శనివారం
2 మే 2026
సంపుటి: 18 సంచిక:106
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


ఈవీఎంల
## తారుమారుకు కుట్ర
సీఎం మమతా బెనర్జీ వార్నింగ్



2 లో

3.49 క్వింటాళ్ల
## హైగ్రేడ్ కొకైన్ స్వాధీనం

**అంతర్జాతీయ మార్కెట్‌లో సరుకు విలువ 1,745 కోట్లు**
**ముంబై ఎన్సీబీ బృందం 'ఆపరేషన్ వైట్ స్ట్రుక్'**
**గ్యాంగ్‌స్టర్ సలీం భారత్‌కు తీసుకువచ్చిన కొన్నిగంటల్లోనే ఆపరేషన్**
**డ్రగ్స్ ముఠాల నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం: కేంద్రమంత్రి అమిత్‌షా**



2 లో

# జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

-ఏప్రిల్‌లో కేంద్రానికి 2.43 లక్షల కోట్ల ఆదాయం-వసూళ్లలో తెలంగాణ దూకుడు-ఒక నెలలోనే 4,621 కోట్ల ఆర్జన-దేశంలోనే మూడోస్థానం కైవసం

న్యూఢిల్లీ/హైదరాబాద్, : భారత్‌లో వస్తు సేవల పన్ను (జీఎ స్టీ) వసూళ్లు సరికొత్త చరిత్రను సృష్టించాయి. గత నెలలో మునుపెన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ద్వారా 2.43 లక్షల కోట్లు ఆర్జించింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈసారి నమోదైన వృద్ధిశాతం 8.7. అంటే.. నాడు కేంద్రం 2.23 లక్షల కోట్లు సా ధించింది. దిగుమతులపై వచ్చే రాబడి గణనీయంగా పెరగడం వల్ల ఈ రికార్డు స్థాయి వసూళ్లు సాధ్యమయ్యాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మేక్ ఇన్ ఇండియాకు లభిస్తున్న ఆదరణ వల్ల రాబో యే రోజుల్లో ఈ వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని, రానున్న నెలల్లో వసూళ్లు కొంత తగ్గే అవకాశం ఉన్నప్పటికీ వార్షికంగా చూస్తే మంచి వృద్ధి బాగా ఉంటుందని విశ్లేషిస్తున్నారు. దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయం మొత్తం జీఎస్టీ వసూళ్లలో 25.8 శాతం పెరిగి 57,580 కోట్లకు చేరుకున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే దక్షిణాది రాష్ట్రాలు అద్భుతమైన పనితీరును కనబరిచాయి. కర్ణాటక 42 శాతం వృద్ధితో అగ్రస్థానంలో ఉండగా, 40శాతం నమోదు చేసి మహారాష్ట్ర రెండోస్థానంలో ని లిచింది. 36శాతం నమోదు చేసి తెలంగాణ మూడోస్థానాన్ని దక్కించుకున్నది. తెలంగాణలో 35 శాతం వృద్ధితెలంగాణలో జీఎస్టీ వసూళ్లలో దూసుకుపోతున్నది. ఏప్రిల్‌లో రాష్ట్రానికి రూ.4,621 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే నెలలో రూ.3,433 కోట్ల ఆదాయం రాగా, ఈసారి వివరాలు2లో..




మేలో సాధారణం కంటే అధిక
## వర్షపాతం,మిశ్రమ ఉష్ణోగ్రతలు
: ఐఎమ్‌డి



న్యూఢిల్లీ : మే నెలలో ఎండలు- వానలు.. ఇలా మిశ్రమ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్‌నినో బలపడుతుండడం వల్లే వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయని ఐఎండి తెలిపింది. ఇక మే నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరాలు2లో..

# కార్మికుల సంక్షేమం కోసం లేబర్ అడ్డాలు

**పవన్, లోకేష్‌ల పనితీరుపై సీఎం ప్రశంసలు**
**ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచే నివేదికలు స్వీకరిస్తామని ప్రకటన**




పామర్రు, పమిడిముక్కల (కృష్ణాజిల్లా) : కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలంలో శుక్రవారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అత్యుత్తమ సేవలందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలు అందజేశారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కొద్దిసేపు మాట్లాడారు. వీరంకిలాకు గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న ఓ భవనం వద్దకు వెళ్లి భవన నిర్మాణ కార్మికులను పలకరించారు. మనమిత్ర వాట్సప్ యాప్ ద్వారా అందిస్తున్న పౌరసేవల గురించి వారికి చంద్రబాబు స్వయంగా వివరించారు. పి-4 పథకం కింద మార్గదర్శి లింగమనేని

వివరాలు2లో..



# పంజాబ్ అసెంబ్లీలో హైడ్రామా

**సీఎం భగవంత్ మద్యం తాగి సభకు వచ్చారని విపక్షాల ఆరోపణ**
**అధికార 'ఆప్', విపక్ష కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం**
**బ్రీత్‌ఎన్‌లైజర్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్**
**నిరాకరించిన స్పీకర్.. విపక్ష సభ్యుల వాకౌట్**



చండీగఢ్, మే 1: పంజాబ్ రాజధాని చండీగఢ్‌లోని అసెంబ్లీలో శుక్రవారం హై డ్రామా జరిగింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మద్యం తాగి చట్టసభకు వచ్చారని విపక్ష సభ్యులు ఆరోపించారు. ఈ విషయం లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, విపక్ష కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఒక దశలో సభలో తోపులాట జరి గింది. సీఎం సహా ఎమ్మెల్యేలందరికీ తక్షణం బ్రీత్‌ఎనలైజర్, డోపింగ్ పరీక్షలు నిర్వహించాలని స్పీకర్‌ను విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యులు కూడా ఆ డిమాండ్‌కు మద్దతు పలికారుఉదయం సెషన్ మొత్తం సభలో గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ సభ్యులను స్పీకర్ వారించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. తిరిగి మధ్యా హ్నం సభ ప్రారంభమైన వెంటనే సీఎంకు వ్యతిరేకంగా కాంగ్రెస్ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులు కూడా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బజ్వా మాట్లాడుతూ.. సీఎం ప్రవర్తన గౌరవప్రదంగా లేదని, చట్టసభకు మద్యం తాగి రావడం సభకే అవ మానకరమని వ్యాఖ్యానించారు. విపక్షాలు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నాయని మంత్రి అమన్ అరోరా మండిపడ్డారు. ఈ క్రమంలో విపక్ష సభ్యులంతా వాకౌట్ చేశా రు. అయినప్పటికీ, స్పీకర్ మాత్రం విపక్షాలు కోరిన డోప్ పరీక్షల ససేమీరా అన్నారు.

భారీగా పెరిగిన
## గ్యాస్ సిలిండర్ ధరలు



న్యూఢిల్లీ,: పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా పెరుగుతున్న ప్రపంచ ఇంధన ధరలకు అనుగుణంగా, వాణిజ్య ఎల్‌పిజి ధర శుక్రవారం నాడు 19 కిలోల సిలిండర్‌పై ఏకంగా రూ. 993 మేర పెరిగింది. ఇది వరుసగా మూడవ నెలలో నమోదైన ధరల పెంపు కావడం విశేషం. హోటళ్లు, రెస్టారెంట్ల వంటి సంస్థలు వినియోగించే 19 కిలోల వాణిజ్య గ్యా+ సిలిండర్ ధర, గతంలో రూ. 2,078.50 ఉండగా, ఇప్పుడు ఢిల్లీలో రికార్డు స్థాయిలో రూ. 3,071.5కు చేరిందిఏప్రిల్ 1న సిలిండర్‌కు రూ. 195.50 చొప్పున ధరలు వివరాలు2లో..

ఆర్టీసీ సమ్మె
## కాలానికి వేతనం

**గాజులరామారంలో 100.. బహదూర్‌గూడలో**
**150 ఎకరాల్లో బస్ టెర్మినళ్లు**
**ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులతో సీఎం**



హైదరాబాద్, : గుర్తింపు ఎన్నికలు, విలీనంపై సమగ్ర కార్యాచరణతో రావాలని ఆర్టీసీ కార్మిక సంఘాలకు ముఖ్యమంతి రేవంత్ రెడ్డి సూచించారు. పీఆర్సీ అంశాన్ని ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో కార్మికులు పట్టుదలతో పనిచేయడం వల్లనే ఆర్టీసీ దేశంలోనే గొప్ప సంస్థగా నిలిచిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మిక సంఘాలతో శుక్రవారం వివరాలు2లో..

# 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి



**మరో రూ.3,300 కోట్ల విడుదలకు అంగీకారం**
**కేంద్ర జలశక్తి శాఖ సమావేశంలో నిర్ణయం !**

న్యూఢిల్లీ : ?2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కేంద్ర జలశక్తిశాఖ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల పోలవరం ప్రాజక్టు, ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జలశక్తిశాఖ కార్యదర్శి కాంతారావు, ప్రాజెక్టు పనులు, ముంపు ప్రాంతాల్లో చేపట్టిన పునరావాస కార్యక్రమాలు స్వయంగా పర్యవేక్షించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు వివరాలు2లో..

# పవన్ ఖేరాకు ముందస్తు బెయిల్

న్యూఢిల్లీ,: అస్సాం కేసులో కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు సుప్రీంకోర్టు శుక్రవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు రాజకీయ వైరం కారణంగా ప్రేరేపించబడినట్లు కనిపిస్తోందని, కస్టడీ విచారణ అవసరం లేదని జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. రాజకీయ ప్రత్యర్థిపై దెబ్బకొట్టేట్లుగా అరెస్ట్ చేసే అధికారాన్ని అంత త్వరగా వినియోగించవద్దని అస్సాం రాష్ట్రాన్ని హెచ్చరించింది. వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగించరాదని 22 పేజీల ఉత్తర్వుల్లో పేర్కొంది. వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అత్యంత విలువైన ప్రాథమిక హక్కును కేవలం రాజకీయ వైరం కారణంతో బంధించకూడదని, ఉన్నతమైన ప్రమాణాల వద్ద సమర్థించాలని పేర్కొంది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ భార్య రినికి భుయాన్ వివరాలు2లో..



# జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

మొదటి పేజి తరువాయి

35 శాతం అదనంగా ఆదాయం వ చ్చింది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఒక్క నెలలో ఈస్థాయిలో ఆదాయం రావడం ఇదే మొదటిసారి. గడిచిన నాలుగు నెలల నుంచి వరుసగా రూ.4,000 కోట్లకు పైగా జీఎస్టీ వసూళ్లు రావడం గమనార్హం. రాష్ట్రంలో ఆర్థిక లావాదేవీలు పెరగడం, ప న్ను చెల్లింపు విషయంలో పారదర్శకత, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించ డంతోనే ఇంత ఆదాయ ఆర్జన సాధ్యమైందని రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ పేర్కొంది.

### మేలో సాధారణం కంటే అధిక

# వర్షపాతం,మిశ్రమ ఉష్ణోగ్రతలు

మొదటి పేజి తరువాయి

ఐఎండి శుక్రవారం తెలిపింది. దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాల సగటు 110 శాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఇది సగటు వర్షపాతం కంటే ఎక్కువ అని ఐఎండి తెలిపింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. అయితే, దక్షిణ భారతదేశం, ఈశాన్య- వాయువ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. చాలా ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### భారీగా పెరిగిన

# గ్యాస్ సిలిండర్ ధరలు

మొదటి పేజి తరువాయి

చివరిసారిగా పెరిగాయి. అంతకు ముందు, మార్చి 1న 19 కిలోల సిలిండర్ ధర రూ. 114.5 మేర పెరిగింది. మూడు విడతల పెంపులో, వాణిజ్య ధరలు రూ. 1,303 మేర పెరిగాయి. గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పులేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వంట గ్యాస్ సిలిండర్ ధరలో గృహ + ధరలు చివరిసారిగా మార్చి 7న, 14.2 కిలోల సిలిండర్‌పై

# 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి

మొదటి పేజి తరువాయి

శుక్రవారం నాడిక్కడ జలశక్తిశాఖ కార్యదర్శి కాంతారావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రాజక్టు నిర్మాణం వేగంగా జరగడానికి, పునరావాస కార్యక్రమాలను పూర్తి చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఎగువ రాష్ట్రాల అభ్యంతరాలు, ఆయా రాష్ట్రాల్లో ముంపు ప్రభావం, అక్కడ చేపట్టాల్సిన చర్యలు, ఆ రాష్ట్రాలతో సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ప్రాజెక్టును 45.72 మీటర్లతో 194.6 టిఎంసిల పూర్తి స్థాయి నీటి సామర్థ్యంతో నిర్మాణంపై తదుపరి కార్యచరణను నిర్దేశించారు. రెండోదశ భూసేకరణ పునరావాస ప్యాకేజీ అమలుకు సంబంధించిన కార్యాచరణపై కూడా చర్చించారు. ఇటీవల పోలవరానికి రూ.2,300 కోట్లు విడుదల చేసిన కేంద్రం, మరో రూ.3,300 కోట్ల నిధులకు కేంద్రం అంగీకారం తెలిపినట్లు తెలిసింది. వచ్చే సెప్టెంబరు నాటికి రూ.3,300 కోట్ల విడుదలకు అంగీకరించినట్లు సమాచారం.

# పవన్ ఖేరాకు ముందస్తు బెయిల్

మొదటి పేజి తరువాయి

శర్మకి మూడు పాస్ పోర్ట్ లు ఉన్నాయని, విదేశాల్లో కంపెనీలు ఉన్నాయని పవన్ ఖేరా ఏప్రిల్ 5న జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై అస్సాం సిఎం భార్య రినికి భుయాన్ శర్మ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

# 3.49 క్వింటాళ్ల హైగ్రేడ్ కొకైన్ స్వాధీనం



ముంబై, మే 1: ముంబై నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) బృందం శుక్రవారం కలంబోలి - భివాండి కారిడార్‌లో మెరుపు దాడులు చేసింది. 'ఆపరేషన్ వైట్ స్టుక్' అనే పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 3.49 క్వింటాళ్ల హైగ్రేడ్ కొకైన్‌ను స్వాధీనం చేసుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో రూ.1,745 కోట్లు ఉంటుందని ఓ అంచనా.తీగ లాగితే డొంకంతా కదిలినట్టుగా మోస్ట్‌వాంటెడ్ క్రి మినల్ దావూద్ అనుచరుడు, స్మగ్లర్, గ్యాం గ్స్టర్ సలీం డోలాను తుర్కియే భారత్‌కు అప్పగించిన కొన్నిగంటలకే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. విచారణలో డోలా ఇచ్చిన సమాచారం ఆధారంగా ఎన్సీబీ ఈ ఆపరేషన్ చేపట్టినట్టు తెలిసింది. డోలా రెండు దశాబ్దాలుగా సలీం డోలా మ హారాష్ట్ర, గుజరాత్‌కు డ్రగ్స్ సరఫరా చేసే అంతర్జాతీయ ముఠాను నడుపుతుండగా, ఇటీవల ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు జారీ చేయడంతో డోలాను అదుపులోకి తీసుకోవడం సాధ్యమైంది.ఈ ఆపరేషన్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' ద్వారా స్పం దించారు. ముందుగా ఎన్సీబీ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డ్రగ్స్ రహి త భారత్ తమ ముందున్న లక్ష్యమని ఉద్ఘాటించారు. డ్రగ్స్ ముఠాల నెట్‌వర్క్‌ను కూక టివేళ్లతో పెకిలిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. విదేశాల నంపచి మాదక ద్రవ్యాల సరఫరా గొలుసును తెంచేందుకు తాము ఎంతటి కఠినమైన నిర్ణయాలైనా తీసుకుంటామని తెలిపారు.

# ఆర్టీసీ సమ్మె కాలానికి వేతనం

మొదటి పేజి తరువాయి

జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సమావేశం అయ్యా రు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై చర్చించారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనంతో పాటు కేసులు కూడా ఎత్తివేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీంతో సీఎం నిర్ణయానికి ఆర్టీసీ కార్మికుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ .. సంస్థ అభివృద్ధి, మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రజలకు మంచి సేవలు అందించ డానికి కార్యాచరణ కోసం ముందుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. 'నేను వేరు, మీరు వేరు అన్న భావన నాకు ఎప్పుడు లేదు.. అందరం కలిస్తేనే ప్రభు త్వం. కాంగ్రెస్ ప్రభుత్వం రావా లని ఆర్టీసీ కార్మికులు కోరుకున్నారు. ఆర్టీసీ కార్మికుల పోరాటాల్లో మేం ఉన్నాం.ఆర్టీసీలో బస్సులను పెంచాం, నియామకాలు పెం చాం, ఆదాయం పెంచాం' అని సీఎం వివరించారు. 'గాజులరా మారంలో బస్ టర్మినల్ కోసం 100 ఎకరాలు కేటాయించాం. శంషాబాద్‌లో బహదూర్ గూడలో 150 ఎకరా ల్లో అంతర్జాతీయ స్థాయి బస్ టర్మినల్ నిర్మిస్తాం. 1000 ఈవీ బస్సులు కొనుగోలు చేసి మెట్రోతో అనుసంధానం చేస్తున్నాం. మినీ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందజేయాలనుకుంటున్నాం. డీజి ల్ పైన ఆర్టీసీ ప్రతి యేడాది రూ. 2000 కోట్లు ఖర్చు చేస్తుంది. డీజీల్ ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ బస్సులను తీసుకురా వాలి. ఆదాయం పెరగాలం టే ఖర్చు తగ్గించుకోవాలి. దీని కోసం పక్కా ప్రణాళిక కావాలి. ఆర్టీసీలో బకాయిలు మా హ యాంలో పెట్టినవి కావు. కాని వాటిని క్లియ ర్ చేయడా నికి ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామాలను చెపట్టాం. ఆర్టీసీ సమస్యలు ఏవైనా నా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించాను.' అని సీఎం పేర్కొన్నారు . యూనియన్లపై కార్మిక సంఘాలే చర్చించుకోవాలి.. యూనియన్లు, విలీనం లాంటి అంశాలపైన ప్రణాళికాబద్ధంగా కార్మిక సంఘాలే చర్చించుకుని నిర్ణయం చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆర్థిక అంశాలతో కూడా పీఆర్సీ లాంటి పైన ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంటుందని, శాశ్వత పరిష్కారం కోసం చర్చించుకుని ప్రభుత్వం ముందు ఆప్షన్స్ పెట్టాలన్నారు. రాజకీయాల ప్రభావానికి లోనైతే సంస్థకు నష్టం జరుగుతుం దని, ఆర్టీసీ అప్పులపైన ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు.సంస్థలను బలోపేతం చేసుకుని నిలబెట్టుకోవడానికి కార్మికులు సహక రించాలన్నారు. ఆర్టీసీలో ఒక్క డ్రైవర్ ను కూడా తగ్గించం.. డీజీల్ ఖర్చు తగ్గించడానికే ఈవీ బస్సును ప్రోత్సహిస్తున్నామని, మహాలక్ష్మి పథకం పెట్టడం ద్వారా 8 వేల కోట్ల రూపాయలను ఆర్టీసీకి ఇచ్చామని సీఎం తెలిపారు. ఆర్టీసీ ని బాగు చేసుకునే అవకాశం కార్మికులపైనే ఉందన్నారు. కార్మికులు, డిపో మేనేజర్ల మధ్య గ్యాప్ రాకుండా అధికారులు చూడాలని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికి ఉద్యోగుల బకాయిలు తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సారి ఉద్యోగులకు 1000 కోట్ల బకాయిలు విడుదల చేసినట్లు సీఎం చెప్పారు. ఈ సమా వేశంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వై నాగిరెడ్డి, ఎమ్మెల్యే లు మక్కన్ సింగ్ ఠాగూర్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజ్, ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డితో పాటు 14 కార్మిక సంఘాల నాయకులు థామస్‌రెడ్డి, ఆశ్వథామరెడ్డి, శంకర్, వీరాంజనేయు లు, వీఎస్‌రా వు, ఎస్ బాబు, ఈ. వెంకన్న, కమల్‌రెడ్డి, ఎంకే బోస్, బి. యాదగిరి, జి. అబ్రహం, మొగుళ్ల రాజిరెడ్డి, బి.యాదయ్య, మునిరాములు, కె. యా దయ్య, కె. సత్యనారాయణరెడ్డి, ఎండీ అక్బర్‌అలీ, కె. మనోహ ర్‌రావు, ఈ. స్వామికుమార్, హరిషన్, గోవింద్, డీవీకే రావు, కె. హనుమంతు ముదిరాజ్, దువ్వాసీ యాదయ్య, సుద్దాల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల సంక్షేమం కోసం లేబర్ అడ్డాలు

మొదటి పేజి తరువాయి

వెంకటేష్ ఇచ్చిన రూ.5 లక్షల చెక్కును 35 మంది బంగారు కుటుంబాల లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పమిడిముక్కలలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ తొలివిడతలో అత్యాధునిక పనిముట్లతో వివిధ నగరాలు, పట్టణ ప్రాంతాల్లో 15 చోట్ల లేబర్ అడ్డాలు వీటిని నిర్మిస్తామన్నారు. ఈ లేబర్ అడ్డాలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. పనిలేని రోజు ఈ కేంద్రాల్లో నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ ఇస్తామని వివరించారు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలు, శ్రీసిటీతోపాటు అమరావతిలోనూ కొత్తగా ఇఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్మికుల పిల్లలూ పరిశ్రమలు స్థాపించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. నిర్మాణ రంగ కార్మికుడి వివాహ ఖర్చుకు రూ.25 వేలు ఇస్తున్నామని, కార్మికుడి కుమార్తెకు కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. వారికి సంతానం కలిగితే రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. సాధారణ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20 వేలు అందిస్తామని ప్రకటించారు. వివాదాల పరిష్కారానికి నాలుగు కార్మిక కోర్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో 62.47 లక్షల మందికి ప్రతి నెలా పింఛన్లు అందిస్తున్నామని, గడిచిన 22 నెలల్లో రూ.63 వేల కోట్లకుపైగా అందజేశామని వివరించారు. ప్రతి నెలా రూ.2,721 కోట్ల చొప్పున ఏడాదికి రూ.33 వేల కోట్లు మేర వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. గత పాలకుల నిర్వాకం కారణంగా పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని, ప్రస్తుతం వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేశామన్నారు. 2027 రాజమండ్రి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా జిల్లాకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామన్నారు. బందరు పోర్టుకు బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, ఆఫ్ షోర్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌కు బందరు పోర్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. హైదరాబాద్-మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోందన్నారు. భారత్ మాల పరియోజన కింద కేంద్రం రూ.574 కోట్లతో రోడ్లను విస్తరిస్తోందని తెలిపారు. మచిలీపట్నం బైపాస్ రోడ్డు రెండు లేన్ల నుంచి ఆరు లేన్లుగా నిర్మించడంతోపాటు బీచ్ రోడ్డును కూడా విస్తరిస్తున్నామన్నారు. విశాఖకు గూగుల్ అతిపెద్ద పెట్టుబడితో వచ్చిందని, త్వరలో రిలయన్స్ కూడా 17 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు రాబోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపి బాలశౌరి, రాష్ట్ర కార్మిక శాఖ కార్యదర్శి ఎంవి.శేషగిరి బాబు పాల్గొన్నారుసిఐటియు జిల్లా కార్యదర్శి అరెస్టు, స్టేషన్‌కు తరలింపుసిఎం పర్యటన సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు సభ వద్దకు వెళ్లిన భవన నిర్మాణ కార్మిక సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి కెవి.గోపాలరావును పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అనంతరం పమిడిముక్కల స్టేషన్‌కు తరలించారు. సభ ముగిసిన తర్వాత విడుదల చేశారు.ఎల్‌వి ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌కు ప్రారంభోత్సవంగుడ్లవ ల్లేరు : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో జాస్తి సుబ్బారావు, పోలవరపు సత్యనారాయణ స్మారక ఎల్వీ ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థను సిఎం చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎంఎల్ వెనిగండ్ల రాము, ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ జీఎన్ రావులతో కలిసి ఈ ఐ కేర్ సెంటర్‌ను సిఎం ప్రారంభించారు.

# ఈవీఎంల తారుమారుకు కుట్ర

కోల్‌కతా, మే1: పశ్చిమ బెంగాల్‌లో ఈవీఎంలను రవాణా చేసే సమయంలో తా రుమారు చేసే కుట్ర జరుగుతోందని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, అవసరమైతే చావునైనా లెక్క చేయనని, జీవన్మరణ పోరా టం చేస్తానని స్పష్టం చేశారు. మరోపక్క ఓడిపోతామనే భయంతోనే టీఎంసీ పచ్చి అ బద్ధాలు ప్రచారం చేస్తోందని బీజేపీ ఆరోపించింది. పశ్చిమ బెంగాల్‌లో పలుచోట్ల స్ట్రాం గ్ రూమ్‌ల్లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్స్‌ను తెరిచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని టీఎంసీ ఆరోపించింది.దక్షిణ కోల్‌కతాలోని సఖావత్ మెమోరియల్ స్కూల్లో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను మమత గురువారం రాత్రి సందర్శించారు. ఆమె పోటీ చేసిన భవానీపుర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఈవీఎంలు, బ్యాలెట్ బాక్స్‌లను అక్కడే భద్రపరిచారు. ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణల నేపథ్యంలో కౌంటింగ్ సెంటర్ వద్ద మమతాబెనర్జీ సుమారు 3 గంటలు నిలబడ్డారు. అ నంతరం ఆమె మాట్లాడుతూ.. 'ఎవరైనా ఈ వీఎం యంత్రాలను దొంగిలించడానికి, ఓట్ల లెక్కింపులో అవకతవకలు చేయడానికి ప్రయత్నిస్తే.. జీవన్మరణ పోరాటం చేస్తా' అని అన్నారు.బెంగాల్‌లోని అన్ని స్ట్రాంగ్రూమ్ల చుట్టూ 24 గంటలూ నిఘా ఉంచాలని మ మతా తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. ఈవీఎంల నిల్వ, రవాణా స మయంలో బీజేపీ వాటిని తారుమారు చే యడానికి ప్రయత్నిస్తుందని మమతా ఆరోపించారు. ఒక సీసీటీవీ వీడియోను ఉటం కిస్తూ, కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడి యం వంటి ప్రదేశాల్లో బీజేపీ కార్యకర్తలు ఈవీఎంలను తారుమారు చేస్తున్నారని మ మత ఆరోపించారు. అయితే టీఎంసీ ఆరోపణలను బీజేపీ నేతలు కొట్టిపడేస్తున్నారు.

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 వ బ్యాచ్ ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులను ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా శ్రీరాం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద విద్యార్థినుల కోసం 11 వ బ్యాచ్ ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు. 10 వ తరగతి పాసైన విద్యార్థినిలు ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్ర మాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటికే ఈ బ్యాచ్ లో 55 మంది విద్యార్థినులు చేరడం జరిగిందని, ఈ శిక్షణా కార్యక్ర మం లో కంప్యూటర్ ఫండమెంటల్స్, ఎం ఎస్ ఆఫీస్, ఎం ఎస్ వరల్డ్, ఎక్సల్, పవర్ పాయింట్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్, ఆన్లైన్ ఎగ్జామ్స్ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ప్రతీ రోజు సాయంత్రం 4.30 నుండి 6 గం



టల వరకు ఉత్తమ ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి గల విద్యార్థినులు 9643222666 నంబర్ కు సంప్రదిం చాలని కోరారు.

### భీమిలి కళా సాహితి ఆధ్వర్యంలో

# ముగిసిన శిక్షణా తరగతులు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి కళా సాహితి ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ శిక్షణ కార్యక్రమాలు ముగిసాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శుక్రవారం ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధికారిగా విచ్చేసిన దివీస్ సి ఎస్ ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ వల్ల విద్యార్థులలో మానసిక వికాసం పెరుగుతుందని అన్నారు. ఎలా చదవాలి, ఏమి చదివితే భవిష్యత్ బాగుంటుంది అనే విషయాలు విద్యార్థులు కి తెలిసిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు శిక్షణా ధ్రువపత్రాలు అందించారు. సమావేశనికి అధ్యక్షత వహించిన కళాశాహితి అధ్యక్షులు పి. రాజేంద్ర ప్రసాద్ వర్మ మాట్లాడుతూ 4 రోజులు పాటు 16మంది మేధావులు, వైద్యులు, ఇంజనీర్ల తో శిక్షణ ఇప్పించామని అన్నారు. పిల్లల నుంచి అడ్మిషన్ ఫీజులు తీసుకోకుండా ప్రతిరోజూ అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు అందించామని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బి. చెన్నయ్య శెట్టి, పూసులూరి సూరిబాబు, పి.జె.సత్యనారాయణ పట్నాయక్ తదితరులు మాట్లాడారు. ఏం లక్ష్మన రావు స్వాగతం పలికారు. పిన్నింటి ఎర్రయ్య రెడ్డి లచ్చుబుగత ఆదినారాయణ. వై. హరి, నాయుడు, రేలంగి పెదబాబు మాట్లాడారు. పాఠాలు బోధించిన కొండ శంకర రావు, కే. ప్రేమనందరావు, పోలిపల్లి నర్సింగ రావు, వారణాసి గౌరీ శంకర రావు, కట్టమూరి పద్మనాభ స్వామీ, కిలాని అప్పారావ్ లకు చిరు కానుకలతో సత్కరించారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం




తగరపువలస, ప్రజాస్వామ్యం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ లో నిర్వహించిన సభ లో సిఐటియు జిల్లా నాయకులు గంగారావు మాట్లాడుతూ కార్మికులు త్యాగాలతో పుట్టిన మేడేని ప్రపంచ కార్మికులంతా ఘనంగా జరుపుకుంటారని ఆన్నారు. కార్మిక హక్కులు లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకి నష్టం చేసే విధంగా, యజమానికి, పెట్టుబడిదారులకి లాభం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని దీనిని కార్మిక వర్గం తిప్పుకొట్టాలని మేడే ద్వారా కార్మికులకు తమ సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి, మండల అధ్యక్షులు నేలతి రాము, రవ్వ నర్సింగరావు, దామోదరం, బాబాజీ, దల్లి రాంబాబు, పల్ల పెంటరాజు, రవణ, అప్పల రెడ్డి, ఈశ్వర రావు, నర్సింగ్ రీసు, ఇంటి రాంబాబు, జి. సురేష్, రాజేష్, రామారావు ఆటో, ముఠా, ఆశ, వీవోఐ, అంగన్వాడి, జీవీఎంసీ కార్మికులు ఇతర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టెక్కలిలో ఘనంగా మే డే దినోత్సవం : సిఐటియు



టెక్కలి : ప్రపంచ కార్మిక దీక్షా దినోత్సవం గా మే ఒకటవ తేదీన అనగా ఈ దినం టెక్కలి శంబాన వీధిలో గల ( పి కె ఎమ్ భవణం) సిఐటియు కార్యాలయం లో ప్రదర్శన తో వెళ్లి సిఐటియు సీనియర్ నాయకులు నంబూరు షణ్ముఖరావు జండా ఆవిష్కరణ జరిపారు. అనంతరం బెండి హరి అధ్యక్షతన సభ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లి యల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబరు కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకొంటున్నది, మరోప్రక్క నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతు, పేదల భూములను తీసుకొని కార్పొరేట్ కంపెనీలు కు మేలు చేస్తుంది. గావున కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలు నిర్వహించడమే మేడే స్ఫూర్తి అన్నారు. యుటియఫ్ నాయకులు పి.ధర్మారావు మాట్లాడుతూ సంపద సృష్టించే కార్మికులు కు నేడు పాలకులు సహాయ పడవలసింది పోయి దోపిడీ వర్గాలు కే సహాయ పడుతున్నారు అనేది మనకు అర్ధం అవుతుంది. భవణ నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కార్మిక సొమ్మును ను ప్రభుత్వం అన్యాయంగా వాడు కొన్నది, గావున సంక్షేమ బోర్డు పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశం లో రైతుసంఘం నాయకులు బగాది వాసుదేవరావు, అరుణ్ కుమార్, దాలయ్య, దుర్గా ప్రసాద్ మేస్త్రీ లు, గ్రానైట్ వర్కర్స్ పోలయ్య,గూన త్రినాథ్,తిర్లంగి అప్పన్న, భూషణ్, ధనుంజయ, పోలయ్య, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు. మేడే వర్ధిల్లాలి, వర్ధిల్లాలి, కార్మిక ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.



## రెట్రో మూవీకి ఏడాది.. నాటి జ్ఞాపకాలను షేర్ చేసిన పూజా హెగ్డే!

ప్రముఖ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో స్టోన్ బెంచ్ క్రియేషన్స్, 2డి ఎంటర్టైన్మెంట్ పతాకాలపై జ్యోతిక, కార్తికేయ సంతానం, రాజశేఖర్ పాండియన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం రెట్రో. సూర్య హీరోగా, పూజా హెగ్డే హీరోయిన్ గా, జోజు జార్జ్, నాజర్, ప్రకాష్ రాజ్ , జయ రామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తూ.. 2025 మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఎన్నో అంచనాల మధ్య ఈ సినిమాతో గట్టి హిట్ కొట్టి కం బ్యాక్ అందుకోవాలని అటు పూజా హెగ్డే.. ఇటు కంగువా డిజాస్టర్ తర్వాత హిట్ కొట్టాలని సూర్య కూడా భారీగా పరితపించారు. కానీ అనుకున్నంత స్థాయిలో గుర్తింపు రాలేదు. ఇకపోతే నేటికి ఈ సినిమా విడుదలై ఏడాది కావడంతో షూటింగ్ సెట్లో జరిగిన విషయాలను, జ్ఞాపకాలుగా మళ్లీ ఏడాది పూర్తయిన సందర్భంగా షేర్ చేసింది పూజా హెగ్డేరెట్రో సినిమా షూటింగ్ సమయంలో జరిగిన పడవ ప్రమాదానికి సంబంధించిన విషయాలను తాజాగా షేర్ చేసుకుంది పూజా హెగ్డే. "పాములతో నిండిన ఒక ద్వీపంలో మేము షూటింగ్ చేస్తున్నాము. అక్కడ అనుకోకుండా తుఫాను విజృంభించడంతో సముద్రపు అలలు ఒక్కసారిగా ఎగిసి పడ్డాయి. దాంతో పడవ యొక్క లిగమెంట్ చిరిగిపోయింది. చుట్టూ బురద..మా పడవకి కూడా నిప్పంటుకోవడంతో అందరం భయపడిపోయాము. కానీ ఆ పరిస్థితి అక్కడ అలా లేదుప్రశాంతంగా ఉంది. మంచి అనుభవాలతో బోలెడన్ని నవ్వులతో కేవలం సినిమాపై ఉన్న ప్రేమతో.. ఏదో ఒకటి చేస్తున్నామనే భావన మాలో నిండిపోయింది. దీనంతటికీ కారణం సుహాస్. ఆయనే ఎప్పటికీ రియల్ హీరో" అంటూ అక్కడ జరగబోయే ప్రమాదాన్ని సునాయాసంగా గుర్తించి అరికట్టిన సుహాస్ కి థాంక్స్ చెబుతూ తీసిన ఆ వీడియోని పూజా హెగ్డే పంచుకుంది . ఇక నాటి జ్ఞాపకాలను గుర్తు చేయడంతో ప్రమాదం తప్పింది అంటూ అభిమానులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రస్తుతం పూజ హెగ్డే షేర్ చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.రెట్రో సినిమా విషయానికి వస్తే.. రొమాంటిక్ యాక్షన్ ఫిలిం ప్రాజెక్ట్ గా ఈ సినిమాను తీసుకొచ్చారు. రెండు గంటల 40 నిమిషాల రన్ టైం తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కానీ అనుకున్నంత స్థాయిలో ఈ సినిమా ఆకట్టుకోలేకపోయింది. ముఖ్యంగా కథలో గ్రిప్పింగ్ లేకపోవడం, హీరో హీరోయిన్ మధ్య సరైన లవ్ ట్రాక్ కనిపించకపోవడం ప్రేక్షకులను నిరాశపరిచింది. ఐలాండ్ కు పారివేలుకు ఉన్న రిలేషన్ ఏంటి అనేది ఇక్కడ వివరంగా చెప్పడంలో డైరెక్టర్ విఫలమయ్యాడు అనిపించింది. కథ, స్క్రీన్ ప్లే రెట్రో సినిమాకి మైనస్ గా నిలిచాయి. యాక్షన్ సినిమాలను ఇష్టపడే వారు మాత్రం ఈ సినిమాను తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. ఇకపోతే సూర్య, పూజ హెగ్డే లను డైరెక్టర్ చాలా కొత్తగా చూపించారని చెప్పవచ్చు.

# స్విమ్ సూట్ లో మిల్కీ బ్యూటీ అందాలు!



టీ షేప్ తో ఉండే ఒక పెండెంట్ ను తమన్నా తాజాగా షేర్ చేసింది. ఇందులో స్విమ్ సూట్ ధరించి తన కొత్త మోడల్ జువెలరీ నెక్ చైన్ ని ఇంట్రడ్యూస్ చేసింది.మిల్కీ బ్యూటీగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న తమన్నా ఒకవైపు హీరోయిన్ గా నటిస్తూనే.. మరొకవైపు బ్రాండ్ ఎండార్స్మెంట్ కోసం పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు కొన్ని లగ్జరీ బ్రాండ్లకు అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ఈమె.. ఇటీవల ఫైన్ జువెలరీ అనే లగ్జరీ బ్రాండ్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. రోజూ వారీ వాడకాల కోసం సింపుల్ డిజైన్స్ తో జ్యూవెలరీని రూపొందిస్తోంది. అద్భుతమైన ఆధునిక శైలిలో సౌకర్యవంతంగా ఉండే స్టైలిష్ ఆభరణాలను రూపొందిస్తూ..14, 18 క్యారెట్స్ విలువైన బంగారంతో డిజైన్ చేసిన ఆభరణాలను తన సంస్థ ద్వారా విక్రయిస్తోంది. రత్నాలు , ఆభరణాలను కూడా ఈ బ్రాండ్ ద్వారా అందిస్తోంది. ఇకపోతే తమన్నా తన లగ్జరీ బ్రాండ్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ ఆభరణాలు సుమారుగా రూ.90 వేల ధరతో ప్రారంభమై రూ.11 లక్షల వరకు విలువైన ఆభరణాలను తన సంస్థ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇకపోతే తన బ్రాండ్ జువెలరీని ఆమె సొంతంగా ప్రమోట్ చేస్తూ ఇంస్టాగ్రామ్ వేదికగా ఫోటోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తున్న విషయం తెలిసిందే.. నిత్యం ఎప్పటికప్పుడు ఫింగర్ రింగ్స్, ఇయర్ రింగ్స్ , బ్యాంగిల్స్ తో పాటు నెక్ చైన్స్ ని ప్రెసెంట్ చేస్తూ ఆడియన్స్ ను ఆకట్టుకుంటున్న ఈమె.. తాజాగా మరో లేటెస్ట్ ట్రెండీ జువెలరీ ఐటమ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీ షేప్ తో ఉండే ఒక పెండెంట్ ను తమన్నా తాజాగా షేర్ చేసింది. ఇందులో స్విమ్ సూట్ ధరించి తన కొత్త మోడల్ జువెలరీ నెక్ చైన్ ని ఇంట్రడ్యూస్ చేసిందిమొత్తానికైతే మిల్కీ బ్యూటీ తమన్నా ఒక వైపు తన అందాలు ఆరబోస్తూనే మరొకవైపు తన జువెలరీ బ్రాండ్ ను ప్రమోట్ చేస్తూ మరింత ప్రేక్షకాదరణ పొందే ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతూనే ఆమె షేర్ చేసిన జువెలరీ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా అటు అందాలు ఆరబోస్తూనే ఇటు బ్రాండ్ ప్రమోట్ చేస్తూ మరింత బిజీగా మారింది ఈ ముద్దుగుమ్మతమన్నా విషయానికి వస్తే.. శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమై హ్యాపీడేస్ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. తన అందం , నటనతో ఎన్టీఆర్, చిరంజీవి, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోల సరసన నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక స్పెషల్ సాంగ్ లలో కూడా నర్తిస్తూ.. ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా.. ఇప్పటికీ అదే స్టార్ స్టేటస్ ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలను లైన్లో పెట్టిన ఈమె ఆ చిత్రాలతో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటుంది.

### సక్సెస్ కిక్కు ఆదిత్యా ధర్

## నెత్తికెక్కిందా భార్య ఏం చెప్పారంటే!



సినిమా ఇండస్ట్రీలో ఒక భారీ విజయం పలకరించగానే చాలామంది ప్రవర్తనలో మార్పు వస్తుందని.. -సక్సెస్ కిక్కు- నెత్తికెక్కుతుందని ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ తన -మ్యూజింగ్స్-లో తరచుగా చెబుతుంటారు. అయితే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించిన -ధురంధర్- ఫ్రాంఛైజీ దర్శకుడు ఆదిత్యా ధర్ విషయంలో మాత్రం ఇది అస్సలు వర్తించదని అతడి భార్య, నటి యామీ గౌతమ్ స్పష్టం చేశారు. ఎంతటి ఘనవిజయం సాధించినా.. ఎన్ని రికార్డులు తిరగరాసినా.. ఆదిత్యాలో అణుమాత్రం మార్పు రాలేదని.. ఆయన ఇప్పటికీ ఎంతో వినయంగా ఉన్నారని పేర్కొన్నారు.ఆదిత్యా ధర్ కెరీర్‌లో కేవలం విజయాలే కాకుండా, ఎన్నో ఎత్తుపల్లాలు, సంక్లిష్ట పరిస్థితులను తాను దగ్గరుండి చూశానని యామీ వెల్లడించారు. ఆ కష్ట కాలంలో కూడా ఆయన ఎప్పుడూ అసహనం వ్యక్తం చేయలేదని.. నిరాశకు లోనుకాలేదని యామీ గుర్తు చేసుకున్నారు.

## చీరకట్టులో తడి అందాలతో ఆకట్టుకుంటున్న హీరోయిన్!



తాజాగా తనకి ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా చీరకట్టులో రెండు జడలు వేసుకొని అందాలు ఆరబోస్తూ ఫోటోను పంచుకుంది.సినిమాలలో అవకాశాలు లేకపోతేనేమ్ సోషల్ మీడియా ద్వారా అభిమానులకు చేరువ అవ్వచ్చు కదా అనే కోణంలో సెలబ్రిటీలు కూడా అందాలు ఆరబోస్తూ ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా అమ్మడి అందాలకు ఫాన్స్ ఫిదా అవ్వడమే కాకుండా ఫాలోవర్స్ గా కూడా మారుతున్నారు. ఇకపోతే అలా అందాలతో ఆకట్టుకుంటూ తడి అందాలతో చీరకట్టులో నెటిజన్స్ కి చెమటలు పట్టించిన బ్యూటీ నందిని రాయ్. ఈమె అసలు పేరు నీలం గౌప్రాణీ.తాజాగా తనకి ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా చీరకట్టులో రెండు జడలు వేసుకొని అందాలు ఆరబోస్తూ ఫోటోను పంచుకుంది. తెల్లచీరలో అందాలు ఆరబోస్తూ.. ఒక చేతిలో చెట్టు కొమ్మను పట్టుకొని.. మరొక చేతిలో మల్లెపూలు పట్టుకొని అభిమానులను తన అందాలతో ఉక్కిరి బిక్కిరి చేసింది. ఈ ఫోటోని అభిమానులతో పంచుకుంటూ.." నేను చీర కట్టుకునే విధానంలో కవిత్వం ఉంది"అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. మొత్తానికి అయితే చాలా అందంగా ముస్తాబయి.. తడి అందాలతో వేసవి వేళ తొలకరి జల్లుల్లో తడుస్తూ మెస్మరైజ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం నందిని షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.1990 సెప్టెంబర్ 18న హైదరాబాదులోని సింధీ కుటుంబంలో జన్మించిన ఈమె.. హైదరాబాద్ లోనే సెయింట్ ఆల్బమ్స్ హైస్కూల్లో తన స్కూల్ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసింది. 2005లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈమె.. లండన్లో ఫైనాన్స్ లో ఎంబీఏ డిగ్రీ పూర్తి చేసింది. ఇండస్ట్రీలోకి రాకముందు మోడల్ గా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈమె.. 80కి పైగా నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్లకు మోడల్ గా నటించింది. అంతేకాదు అనేక అందాల పోటీలలో కూడా పాల్గొన్న నందిని రాయ్.. 2008లో మిస్ హైదరాబాద్ 2008, మిస్ ఆంధ్ర ప్రదేశ్ 2010, మిస్ పాంటలూన్స్ ఫ్రెష్ ఫేస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 2009, మిస్ బ్యూటిఫుల్ ఐస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 2010 వంటి బహుమతులను సొంతం చేసుకుంది.అలా అందాలతో అందర్నీ మెస్మరైజ్ చేసిన నందిని తొలిసారి ఫ్యామిలీ ప్యాక్ అనే హిందీ చిత్రంతో నటన రంగ ప్రవేశం చేసింది. ఆ తర్వాత 040 అనే తెలుగు చిత్రం ద్వారా ప్రేక్షకులను పలకరించిన ఈమె.. హార్మోన్స్ , మాయ, మోసగాళ్లకు మోసగాడు, సిల్లీ ఫెలోస్, శివరంజని , పంచతంత్ర కథలు ఇలా పలు చిత్రాలు చేసి మెప్పించింది. తెలుగులోనే కాకుండా తమిళ్ , కన్నడ, హిందీ, మలయాళం భాషలో నటించి పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను అలరించిన నందిని రాయ్.. నాని హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ తెలుగు సీజన్ 2 పోటీ దారులలో ఒకరిగా నిలిచింది. ఇక అలాగే కొన్ని వెబ్ సిరీస్ లలో కూడా నటించింది నందిని రాయ్.



## కల్కి సీక్వెల్ ఎంతవరకు వచ్చింది?

ఇప్పుడు ఆ షెడ్యూల్ లో ప్రభాస్ కూడా జాయిన్ కానున్నారని టాక్ వినిపిస్తోంది. మొదటి భాగంలో ప్రభాస్ రెండు వేరియేషన్స్ లో కనిపించారు.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం కల్కి 2898 ఏడీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన ఆ మూవీ.. ఇండియన్ సినిమాను కొత్త స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ ఎలా ముందుకు సాగుతోంది? ప్రభాస్ నుంచి ఎలాంటి సర్ప్రైజ్ లు ఉండబోతున్నాయి? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది.టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఆ సీక్వెల్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే కొంత భాగం పూర్తవ్వగా, తాజాగా మరో కీలక షెడ్యూల్ ప్రారంభమైనట్లు సమాచారం. ముఖ్యంగా కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ పై కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. మొదటి భాగంతో పోలిస్తే వీరి పాత్రలకు ఈసారి మరింత స్పేస్ ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా వీరిద్దరూ ప్రభాస్ తో కలిసి వచ్చే సీన్స్ సినిమాకు హైలైట్ గా నిలిచే అవకాశముంది

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022